క్లుప్తంగా

ఎస్ఎస్‌కే సంఘం అధ్యక్షుడిగా ఆనందరావు



ఆనందరావును అభినందిస్తున్న దృశ్యం

పావగడ: స్థానిక ప్రతిష్టాత్మక శనిమహాత్మ కార్యనిర్వాహక (ఎస్ఎస్‌కే) సంఘం అధ్యక్షుడిగా సీకేపురం ఆనందరావు గురువారం నియమితులయ్యారు. ఎస్ఎస్‌కే కార్యాలయంలో అధ్యక్ష స్థానానికి జరిగిన ఎంపికలో ఒప్పందం మేరకు రెండేళ్ల కాలానికి ఆయనను నియమించారు. ఇటీవల ఆ పదవికి రాజీనామా చేసిన కేవి శ్రీనివాస్ మూడేళ్లపాటు అధ్యక్ష పదవిలో కొనసాగారు. ఈ సందర్భంగా సంఘం పదాధికారులు, డైరెక్టర్లు కేవి శ్రీనివాస్, అనిల్‌కుమార్, సుబ్బనరసింహ, నాగరాజు, రఘునందన్, విజయకుమార్, సురేష్ బాబు తదితరులు నూతన అధ్యక్షుడిని అభినందించారు.

ఓటరు సర్వేలో పాల్గొనండి

పెనుకొండ: రాజకీయ పార్టీల నాయకులు ఓటరు సర్వేలో పాల్గొని సహకారం అందించాలని సబ్‌కలెక్టర్ కార్తీక్ పేర్కొన్నారు. పట్టణంలోని సబ్‌కలెక్టర్ స్పందన కార్యాలయంలో గురువారం ఆయన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికారులు ఆగస్టు 21 వరకూ ఓటరు సర్వే చేపడుతారన్నారు. కార్యక్రమంలో ఏఈఆర్ఓలు, డీటీ హనుమంతు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ గణేష్ కుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ షాషావలి పాల్గొన్నారు.

నేడు అత్యవసర సమావేశం

పెనుకొండ: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నగర పంచాయతీ కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ముఖ్యమైన విషయాలపై చర్చ జరుగుతుందన్నారు.

ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం



నివాళులర్పిస్తున్న రాష్ట్ర వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర

పెనుకొండ: భారతదేశం గర్వించదగిన మహనీయుడు భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం అని రాష్ట్ర వాల్మీకి బోయ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర పేర్కొన్నారు. గురువారం పట్టణంలో అబ్దుల్ కలాం వర్ధంతి నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం భావి తరాలకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, మానవహక్కుల నాయకులు రవూఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజినేయులు, లాయర్ శివకుమార్, సీపీఎం హరి, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన పీర్లు



అమరాపురం: మొహర్రం పండుగలో భాగంగా మండల కేంద్రంలో పీర్లు కొలువు దీరాయి. స్థానిక పాత మసీదు సమీపంలో రెండు చోట్ల పీర్లకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు పీర్లకు బెల్లం, చెక్కర చదివింపులు చేయించి మొక్కులు తీర్చుకున్నారు.

మున్సిపల్ కమిషనర్ సుడిగాలి పర్యటన



శానిటేషన్ కార్మికుల మస్టర్లు పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్

హిందూపురం: మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున నుంచి ఆకస్మికంగా శానిటేషన్, వార్డు సమస్యలపై ఆరా తీశారు. స్థానిక ఇందిర పార్కు వద్ద మొదటి డివిజన్‌లో హాజరు పట్టికలు పరిశీలించారు. శానిటేషన్ కార్యదర్శులు, సహాయ కమిషనర్ అధికారులు తనిఖీలు, హాజరు పరిశీలనలపై నిర్లక్ష్యాన్ని తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం కమిషనర్ 10వ వార్డులో శానిటేషన్ పనులు పరిశీలించారు. రోడ్డు పక్కన టీదుకాణాల వారు పరిసరాల పరిశుభ్రత పట్టించాలన్నారు. అలాగే 2వ వార్డు కౌన్సిలర్ రామచంద్రతో కలసి చౌడేశ్వరీకాలనీ వద్ద ఉన్న చెరువు మరువ వద్ద లీకేజీని పరిశీలించారు.

నవరత్నాలతో సంక్షేమం



ఈ చిత్రంలో కనిపిస్తున్న వృద్ధురాలి పేరు షాబీరా. దర్గాపేటలో నివసిస్తోంది. ఈమె కుటుంబానికి నవరత్నాల్లోని పథకాల ద్వారా రూ. 5.21 లక్షల మేర లబ్ధి చేకూరింది. దోసెలు అమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న తమ కుటుంబానికి అన్ని పథకాలు పారదర్శకంగా అందినట్లు తెలిపింది. సీఎం జగన్ కలకాలం చల్లగా ఉండాలి. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని రోజూ దువా చేస్తున్నట్లు పేర్కొంది.

- 'గడప గడప'లో ఎమ్మెల్యేలు శంకరనారాయణ, తిప్పేస్వామి



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మద్దనకుంటలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

పెనుకొండ: మున్సిపల్ పరిధిలోని కమాన్‌వీధి, దర్గాపేట, సొధాఘర్ ప్రాంతంలో గురువారం నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్ ఖాన్, కౌన్సిలర్ షహనాబీ నేతృత్వంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరనారాయణ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. మేనిఫెస్టోలోని హామీలన్నింటినీ సీఎం జగన్ నెరవేర్చారన్నారు. ప్రతి గడపలో సంతోషం నింపారన్నారు. పేదలు, మహిళలు, ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని రూ.2.16 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారన్నారు. గొప్ప ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు దీవెనలు అందించి మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. అనంతరం డ్రైనేజీలు, కొళాయిలు, మంచినీటి సౌకర్యం కల్పించాలని పలువురు కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతానని హామీ ఇచ్చారు. అప్పటికపుడు సమస్యలను నమోదు చేసుకోవాలని వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, వాల్మీకి, బోయ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొగాకు రామచంద్ర, ఎంపీపీ గీత, జెడ్పీటీసీ గుట్టూరు శ్రీరాములు, వైస్ చైర్మన్ సునీల్, ముఖ్య నాయకులు మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు, జయశంకర రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ప్రకాష్ రెడ్డి, లోకేష్ రెడ్డి, కౌన్సిలర్లు తయూబ్, రఘునాథరెడ్డి, బోయ బాబు, శ్రీరాములు, గణేష్, క్రిష్ణ ఎంపీడీఓ శివశంకరప్ప, కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పెనుకొండ నియోజకవర్గ అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ అన్నారు. పట్టణంలోని కమాన్‌వీధిలోని వన్నికా ఫంక్షన్ హాల్లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పెనుకొండను 30 ఏళ్లపాటు పాలించిన నాయకులు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. అయితే జగనన్న ప్రభుత్వం వచ్చాక రోడ్ల విస్తరణ, మెడికల్ కళాశాల నిర్మాణం, రొద్దం వద్ద వారధి నిర్మాణం, కొండ రోడ్డు నిర్మాణం ఇతర అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పెనుకొండ పట్టణంలో పదకొండు వందల ఇళ్లను మంజూరు చేయించామన్నారు. జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇంకా అర్హులైన పేదలను గుర్తించి వారికి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ మేరకు అవసరమైన ప్రభుత్వ భూమిని గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే ప్రభుత్వ భూములను గుర్తించి సబ్ కలెక్టర్‌కు నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు. రూ.87 కోట్లతో నగర పంచాయతీ పరిధిలోని ప్రాంతాలకు మంచి నీటి సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. పట్టణంలోని దర్గాపేటలో షఫియా అనే చిన్నారి అదృశ్యంపై కుటుంబ సభ్యులతో చర్చించానన్నారు. బాలిక ఎక్కడ ఉన్నా తీసుకురావడానికి పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

గుడిబండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం మద్దనకుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పార్టీలకతీతంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందన్నారు. ఈ పథకాలు అలాగే పేద ప్రజలకు అందాలంటే వచ్చే ఎన్నికల్లో మరోమారు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎంగా చేసుకోవాలన్నారు. చంద్రబాబు ఇస్తున్న ఉచిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. 2014 ఎన్నికల్లో హామీలు ఇచ్చి గెలిచిన చంద్రబాబు ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఇచ్చిన హామీలే కాకుండా పేదలకు అవసరమైన పథకాలు అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ విప్లవం తీసుకొచ్చిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, డైరెక్టర్ నాగన్న, జెడ్పీటీసీ భూతరాజు, సింగిల్‌విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, ఎంపీడీఓ రామారావు, సర్పంచులు జగదాంబ, యంజారేగౌడు, రంగస్వామి, లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సుశీల, సచివాలయ కన్వీనర్ కె.శివకుమార్, బీసీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు పాండు, రమేష్, నాయకులు క్రిష్టప్ప, నాగేష్, రాంమూర్తి, రామచంద్ర, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో అర్హులకు న్యాయం

- ఎమ్మెల్యే తిప్పేస్వామి



రొళ్ల: హొట్టేబెట్టలో సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



లేపాక్షి: లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న నాయకులు, అధికారులు

రొళ్ల: జగనన్న సురక్షతో అర్హులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. గురువారం హొట్టేబెట్ట సచివాలయం ఆవరణలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామ స్థాయిలోనే సచివాలయం వ్యవస్థను తీసుకువచ్చి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న పథకాలు అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. గత ప్రభుత్వం హయాంలో పథకాల కోసం జన్మభూమి కమిటీల సభ్యులు, మండల కార్యాలయాల చుట్టు రోజుల తరబడి తిరగాల్సి ఉండేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి గ్రామ స్థాయిలోనే సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లను అందజేశారు. జేసీఎస్ మండల కన్వీనర్ నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షుడు మోతి రాంనాయక్, మడకశిర మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు, ఎంపీడీఓ కల్లుమడి ఆజాద్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఈఓఆర్డీ క్రిష్ణప్ప, ఎస్ఐ వెంకటరమణ, ఇన్‌చార్జ్ పంచాయతీ కార్యదర్శి శ్రీనాథ్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం సాధ్యమని హిందూపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎస్ దీపిక అన్నారు. గురువారం ఉదయం మండల కేంద్రమైన లేపాక్షి-3 సచివాలయంలో సర్పంచ్ ఆదినారాయణ అధ్యక్షతన నిర్వహించినన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశ్యంతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ కుమార్‌స్వామిరెడ్డి, వ్యవసాయాధికారిణి శ్రీలత, వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, మండల కన్వీనర్ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమరాపురం: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో మేలు చేకూరుస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా పంచాయతీ అధికారి విజయకుమార్ పేర్కొన్నారు. గురువారం తమ్మడేపల్లి గ్రామ సచివాలయం 2 పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎంపీడీఓ మునిస్వామి, ఆర్ఐ గిరియప్ప, ఇన్‌చార్జ్ ఈఓఆర్డీ భాస్కర్, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క, వైస్ఎంపీపీ లలితమ్మ, సర్పంచ్ గిరిజమ్మ పాల్గొన్నారు.

పరిగి: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ప్రసాద్‌రావు, ఎంపీపీ సవిత, ఎంపీడీఓ సరస్వతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, ఎంపీటీసీలు లక్ష్మీ, లింగమ్మ, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, సురేష్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ సలీం, మాజీ కన్వీనర్ జయరాం పాల్గొన్నారు.

రొద్దం: మండల పరిధిలోని ఆర్.లోచెర్ల సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్, ఎంపీపీ చంద్రశేఖర్, తహసీల్దార్ అనంతచారి, సర్పంచ్ గంగాధర్, బూచెర్ల సర్పంచ్ సోమిరెడ్డి పాల్గొన్నారు.

చిలమత్తూరు: మండలంలోని దేమకేతేపల్లి-2 సచివాలయం వద్ద సర్పంచ్ తిరుమలేష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.. కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఇన్‌చార్జి ఎంపీడీఓ రామ్‌కుమార్, వ్యవసాయాధికారి వంశీకృష్ణ, ఎంపీటీసీ సుధాకర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా

మడకశిరరూరల్: ఓటరు జాబితా పారదర్శకంగా సిద్ధం చేయాలని తహసీల్దార్ ముర్షావలి సిబ్బందికి సూచించారు. గురువారం తహసీల్దార్ మణూరు, చాపార్లపల్లి, నగరపంచాయితీలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఇంటింటా ఓటరు సర్వేను పరిశీలించారు. ఇంటింటా సర్వే, ఓటరు తొలగింపు, మార్పులపై ఆరా తీశారు. ఇంటింటా పక్కాగా సర్వే నిర్వహించి జాబితాను రూపొందించాలన్నారు. కొత్త ఓటరు నమోదుకు ఫారం-6 , ఎక్కడైనా డబుల్‌నమోదు ఉంటే వాటిని ఫారం-7తో తొలగించాలన్నారు. ఆగస్టు 21లోపు ఇంటింటా సర్వే పూర్తి చేయాలని సిబ్బందిని తహసీల్దార్ ఆదేశించారు.

బ్రిడ్జి నిర్మాణం వద్ద గోతుల పూడ్చివేత

- పర్యవేక్షించిన సమన్వయకర్త దీపిక

హిందూపురం: పట్టణంలోని శ్రీకంఠపురం రహదారిలో నిర్మిస్తున్న కాల్వర్టు వద్ద గోతులు ఏర్పడి వర్షపు నీరు నిలిచి ద్విచక్ర వాహనదారులు జారిపడుతూ రాకపోకలకు పడుతున్న ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ గిరి, అక్కడి ప్రజలు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎస్ దీపికకు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆమె ఆ ప్రదేశాన్ని పరిశీలించి ప్రత్యామ్నాయ్య చర్యలు చేపట్టారు. రెడ్ గ్రావెల్ తెప్పించి గోతులు పూడ్చివేత పనులు చేయించారు. అలాగే లేపాక్షికి వెళ్లే దారిని పరిశీలించి బ్రిడ్జి నిర్మాణ పనుల వల్ల కొద్దిదూరం బురదమయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని, ప్రజల సౌకర్యం కోసం వాహనాల రాకపోకలకు అనుకులంగా రెడ్‌గ్రావెల్ వేయించి ప్రత్యామ్నాయ చర్యలు అధికారులకు చేయించారు వైఎస్సార్‌సీపీ నాయకులు నాగరాజు, సాదిక్, రవీంద్రుడు పాల్గొన్నారు.

రాగి పంటలో సస్యరక్షణ పాటించాలి

మడకశిరరూరల్: వర్షాలకు తెగుళ్లు సోకకుండా రాగి పంటలో రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని శ్రీ సత్యసాయి జిల్లా ఏరువాక కోఆర్డినేటర్ డాక్టర్ రామసుబ్బయ్య, శాస్త్రవేత్త డాక్టర్ రవికిశోర్ తెలిపారు. గురువారం వారు నీలకంఠాపురంలో రాగి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు కురుస్తుండడంతో అధిక తేమశాతం ఉండడంతో పత్తి పంటకు ఆకుమచ్చ, ఆకుముడత, రాగి పంటకు అగ్గి తెగుళ్లు, మొక్కజొన్నకు కత్తెర పురుగు ఆశించిందన్నారు. పత్తి రైతులు ఒక లీటర్ నీటికి కార్బెండజిమ్ ఒక గ్రామం కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు యూరియా వేసుకోవాలని సూచించారు. రాగి, వేరుశనగ పంటల రైతులు సస్యరక్షణ పద్ధతులు పాటించాలని వివరించారు. గుడిబండ మండలం నాచేపల్లిలో పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలను అందించామని తెలిపారు. ఏఓలు తిమ్మప్ప, వీరనరేష్, ఆర్బీకే ఇన్‌చార్జ్‌లు నరసింహమూర్తి, దివ్య, రైతులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

అమరాపురం: పొదుపు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మడకశిర లీగల్ సెల్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వైకేపీ కార్యాలయంలో వార్షిక ప్రణాళిక తయారీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లీగల్ కోఆర్డినేటర్ లక్ష్మీకాంత్, ఏపీఎం తిప్పన్న మాట్లాడుతూ స్త్రీనిధి, బ్యాంకులో తీసుకున్న రుణాలను చిన్న చిన్న వ్యాపారాలు, విద్యార్థుల ఉన్నత విద్యకు ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి నెలా అసలు, వడ్డీ సక్రమంగా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం నాగరాజు, సీసీలు పాల్గొన్నారు.

అగళి : స్థానిక వైకేఈపీ కార్యాలయంలో ఏపీఓ సురేష్ ఆధ్వర్యంలో యానిమేటర్లు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులకు సమావేశం నిర్వహించారు. రికార్డుల నిర్వహణ, రుణాల మంజూరు, రికవరీ, రైతు సంఘాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. సీసీలు, మండల సమాఖ్య అకౌంటెంట్ పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

హిందూపురం అర్బన్: తమను రెగ్యులర్ చేయాలని గురువారం పట్టణంలోని ఈఈ కార్యాలయం వద్ద సబ్ డివిజన్‌లోని కాంట్రాక్ట్ కార్మికులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. విద్యుత్ ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు మహేష్‌కుమార్, మల్లి కార్జున రెడ్డి,లక్ష్మీనాయక్, పారజాన్, చంద్రశేఖర్‌రెడ్డి, కార్మిక సంఘం నాయకులు రవిశంకర్, మంజనాథ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కంటివైద్య శిబిరం

చిలమత్తూరు: మండలంలోని శెట్టిపల్లి పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్, పీస్ వెల్ఫేర్ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు కుమారస్వామిరెడ్డి గురువారం తెలిపారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

అమరాపురం: ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం హాలుకూరు, అమరాపురం గ్రామ సచివాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఏఓ భాస్కర్ అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు పరిశీలించడంతోపాటు నవరత్నాలకు సంబంధించిన ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అభ్యర్థుల జాబితాను ఉన్నతాధికారులకు పంపుతామన్నారు.

సంక్షిప్త సమాచారం

సామాజిక తనిఖీపై సమావేశం

గోరంట్ల: మండల వ్యాప్తంగా చేపట్టిన ఉపాధి పనులపై 16 విడత సామాజిక తనిఖీ ఉంటుందని ఎంపీడీఓ రఘునాథ గుప్త తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ బృందం, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. సామాజిక తనిఖీలో భాగంగా డీర్పీలు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలిస్తారన్నారు. అనంతరం గ్రామ సభలు ఏర్పాటు చేస్తారని తెలిపారు. చివరిగా మండల స్థాయిలో ప్రజావేదిక నిర్వహించడం జరగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం ఏపీఓ వరప్రసాద్, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీ కాంతయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటరు సర్వే

హిందూపురం టౌన్: ఇంటింటి ఓటర్ సర్వేను బీఎల్ఓలతో పకడ్బందీగా నిర్వహిస్తామని తహసీల్దార్ హసీనా సుల్తానా అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, ఎంపీడీఓ నరేంద్ర, సిరికల్చర్ ఏడీ సురేష్ కుమార్‌తో కలసి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆగస్టు 20 వరకూ నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు సర్వే చేపడతామన్నారు. కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

లారీ బోల్తా

పరిగి: కర్ణాటక రాష్ట్రం బళ్లారి నుంచి వరి పొట్టు తవుడు లోడ్‌తో తుమకూరుకు వెళ్తున్న లారీ గురువారం పరిగి సమీపంలోని చెరువు కట్ట కింద ప్రమాదవశాత్తూ బోల్తా పడినట్లు ఏఎస్ఐ హిదాయతుల్లా తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ విశ్వనాథ్ సురక్షితంగా బయటపడ్డాడు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఐచర్‌ను ఢీకొన్న ట్రక్కు

పెనుకొండ రూరల్: బెంగళూరు వైపు నుంచి అనంతపురం వైపు వెళ్తున్న కొరియర్ పార్శిల్ సర్వీస్ ట్రక్కు హరిపురం సమీపంలో ఆగి ఉన్న ఐచర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటన పెనుకొండ 44వ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. అనంతపురంలోని రుద్రంపేటకు చెందిన డ్రైవర్ గాయపడ్డాడు. స్థానికులు అతడ్ని 108లో పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కెమికల్ ట్యాంకర్ బోల్తా

చిలమత్తూరు: మండలంలోని 44వ నెంబరు జాతీయ రహదారి ఆంజనేయతండా సమీపంలో బెంగళూరు వైపు నుంచి వస్తున్న కెమికల్ కంటైనర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ట్యాంకర్‌లో ఉన్న కెమికల్ లీక్ అయినా పెను ప్రమాదం చోటు చేసుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు.

మంజుశ్రీకి కన్నడ కిరీటం

పావగడ: తాలూకాలోని అరసికెర ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మంజుశ్రీ పదవ తరగతి కన్నడ భాష పరీక్షలో వంద శాతం (125 కు 125) మార్కులు సాధించడం తో పాటు పదవ తరగతి పరీక్షల్లో 95.68 మార్కుల తో రాణించింది. ఈ సందర్భంగా ఆమె ప్రతిభను గుర్తించిన దావణగెరె కళాకుంచె సాంస్కృతిక కళా సంఘం వ్యవస్థాపకుడు సాలిగ్రామ గణేశ్ శెణై కన్నడ కౌస్తుభ అనే రాష్ట్రస్థాయి ప్రశస్తి కి ఆమెను ఎంపిక చేశారు. ఈ నెల 30 న దావణగెరె లోని శామనూరు శివశంకరప్ప పార్వతమ్మ సముదాయ భవనంలో ఆమెకు కన్నడ కౌస్తుభ ప్రశస్తిని అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె చదివిన మంగళవాడ అంత్యోదయ పాఠశాల వ్యవస్థాపకుడు మునిస్వామి, ఆమె తల్లి తండ్రులు సైన్స్ ఉపాధ్యాయుడు రేణుకారాజ్, గీతాంజలి దంపతులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గుడిబండ: కురుబరపల్లిలో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ జగదాంబ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

పరిగి: మండల కేంద్రంలో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహమూర్తి తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. అలాగేసచివాలయం-2 పరిధిలోని ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తారని ఎంపీడీఓ సరస్వతి తెలిపారు.

రేపు గంధం వేడుకలు

సోమందేపల్లి: మండలంలోని తుంగోడు సమీపంలో ఉన్న షా ఫక్రుద్దీన్ దర్గాలో ఈనెల 29న గంధం వేడుకలు నిర్వహిస్తున్నట్లు దర్గా పీఠాధిపతి జిక్రియ హుసేనీ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మొహర్రం పండుగ రోజు గంధం ఉత్సవం ఉంటుందన్నారు. భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొనాలని కోరారు.

ఎంపీడీఓగా నరేష్ కృష్ణ



చిలమత్తూరు: ఎంపీడీఓగా నరేష్ కృష్ణ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయన పుట్టపర్తి ఎంపీడీఓ, పుడా వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించి రెగ్యులర్ ఎంపీడీఓగా చిలమత్తూరుకు బదిలీ అయ్యారు. ఇన్‌చార్జి ఎంపీడీఓగా పనిచేసిన రామ్‌కుమార్ ఏఓగా కొనసాగనున్నారు..సర్పంచ్ తిరుమలేష్, లక్ష్మీపతిరెడ్డి, బయపురెడ్డి ఆయనను కలసి శుభాకాంక్షలు తెలిపారు..

అడిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించండి

అగళి: మండలంలో అడిగిన ప్రతి కూలీకి పనులు కల్పించాలని ఎంపీడీఓ నరేంద్రకుమార్ సిబ్బందికి సూచించారు. మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో కూలీల లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రతి పంచాయతీలో ఎస్సీ, ఎస్టీలు, పీహెచ్‌సీలకు పనులు కల్పించాలన్నారు. పూర్తియిన పనులు బోర్డులు పెట్టాలన్నారు. ఏపీఓ శివన్న, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ సభ్యుడిగా కలకందప్ప

పావగడ: తాలూకాలోని తిరుమణి గ్రామ పంచాయతీ సభ్యుడిగా కలకందప్ప గురువారం ఎన్నికయ్యారు. కొన్ని కారణాలతో రద్దయిన తిరుమణి గ్రామ పంచాయతీ 1వ వార్డు కు జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ మద్దతుదారుడు కలకందప్ప తన సమీప ప్రత్యర్థులు అక్కులప్ప, గంగమ్మపై 90 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించాడు. కలకందప్ప విజయం పట్ల ఆ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు లోకేష్ చౌదరి తదితర సభ్యులు, నాయకులు హర్షం ప్రకటించారు.

విత్తనాలు నాటిన విద్యార్థులు

పెనుకొండ: పట్టణ సమీపంలోని కొండపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పీఓ హఫీజ్ ఆధ్వర్యంలో గురువారం విత్తనాలు నాటారు. పర్యాటక పోరాట కమిటీ అధ్యక్షుడు, ఘనగిరి లక్ష్మీనరసింహస్వామి డెవలప్‌మెంట్ ట్రస్టు అధ్యక్షుడు ప్రతాపరెడ్డి కోటి విత్తనాలను నాటే ప్రక్రియను చేపట్టారు.

సంపూర్ణ పోషణపై అవగాహన

అగళి/రొళ్ల: అగళి మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంలో గురువారం సూపర్‌వైజర్ లీలావతి వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంపై అవగాహన కల్పించారు. అలాగే రొళ్లలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో అంగనవాడీ కార్యకర్తలతో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సన్నమ్మ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద గర్భిణులు, బాలింతలకు కిట్లతో పాటు పాలు, గుడ్లు, భోజనం అందించాలన్నారు.

PUBLIC NOTICE

Mr. K.R. Srinivasa Murthy, K.R. Parthasharthi, B.V. Subbarathnamma, K. Annapoorna, K.R. Vishalakshamma, all are children of late K.K. Ramalingaiah of Hindupura town have executed an agreement of sale in favour of my client by agreeing to sell the schedule property. If anybody has any right, title, claim, interest or objections, they may file their claim/objections with documents within 10 days from this date before the undersigned, failing which my client will proceed to purchase the same.

SCHEDULE

1 acre 96 cents of land in Sy.No. 397/2A of Hindupur Town, Sathya Sai District, Andhra Pradesh, bounded on East : Sy.No. 403/1, West : Channal. North : Sy.No. 397/2B, South : Private property.

M. ERAPPA REDDY, Advocate
No.94, 6th Cross, Dollars Colony,
BTM 2nd Stage, Bannerghatta Road,
Bengaluru-560 076. Mob:9448476420
mereddy.adv@gmail.com

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

హిందూపురం డివిజన్
9912220723, 9705346587
9010200238, 9912220726